www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 6 సెప్టెంబర్ 2023
5
తిరుపతి

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నాయుడుపేట

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్ అన్నారు. మంగళవారం నాయుడుపేట సుందర రామిరెడ్డి భవన్‌లో ఎస్ఎఫ్ఐ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగంలో కాషాయీకరణ చేపడుతోందన్నారు. నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యను కాపాడుకోడానికి సమరశీల పోరాటాలకు ఎస్ఎఫ్ఐ ముందుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు తూతూమంత్రంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చాపల వెంకటేశ్వర్లు, ముకుంద, డివైఎఫ్ఐ నాయకులు సాయి, గిరి పాల్గొన్నారు.

భర్త వేధింపులు తాళలేక...

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-తిరుపతి సిటి

అక్రమ సంబంధం మోజుతో తనను వదిలించుకునేందుకు భర్త మానసికంగా, శారీరకంగా హింసించడంతో ఆ వేధింపులు తట్టుకోలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. మృతురాలి తల్లి లక్ష్మి, కుమార్తె నిఖిత కథనం మేరకు .. చిత్తూరు జిల్లా గుడిపాల మండలం నారగల్లుకు చెందిన తులసిరామ్‌కు శ్రీనివాస మంగాపురానికి చెందిన భారతీ(45)తో 26ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వివాహం సందర్భంగా బారతీ కుటుంబ సభ్యులు తులసిరామ్‌కు వరకట్నం కింద 50 తులాల బంగారు, లక్ష రూపాయలు ఇచ్చారు. టిటిడిలో జూనియర్ షరాఫ్‌గా పని చేస్తున్న తులసిరామ్ అలిపిరి పోలీసు స్టేషన్ పరిధిలోని వినాయకనగర్ క్వార్టర్స్ సిటైప్‌లోని 28 నెంబరు ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఈ దంపతులకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నిఖిత అనే కుమార్తె ఉంది. మొదట్లో సాఫీగా సాగిన వీరి కాపురంలో ఇటీవల కలతలు చోటుచేసుకున్నాయి. 5 సంవత్సరాల క్రితం తులసిరామ్ ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో తరుచు భార్యను వేదించేవాడు. ఇటీవల వరకట్నం తీసుకురావాలని, లేకపోతే తనకు విడాకులు ఇవ్వాలని వేధింపులు తీవ్రతరం చేశాడు. వారం రోజుల క్రితం బార్యభర్తల మధ్య ఈ విషయం తీవ్రస్థాయిలో వాదోపవాదులు జరిగాయి. తనకు విడాకులు ఇవ్వాలని, లేకపోతే పుట్టింటి ఆస్థిలో వాటా తీసుకురావాలని లేనిపక్షంలో కుమార్తెను చంపేస్తానని భర్త బెదిరించాడు. దీంతో ఆవేధనకు గురైన బారతీ ఆగస్టు 31వ తేది కిరోషన్ పోసుకుని నిప్పంటించుకుంది. చుట్టుపక్కల వారు గమనించి, ఆమెను కాపాడి, తిరుపతి రుయాకు తరలించారు. అప్పటి నుంచి కాలిన గాయాలకు చికిత్స పొందుతున్న బారతీ మంగళవారం ఉదయం పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. బారతీ చికిత్స పొందుతున్న సమయంలోనే పోలీసులు ఆమె నుంచి వాంగ్మూలం రికార్డు చేశారు. మృతురాలి తల్లి, కుమార్తె పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా మార్చురీకి తరలించి, దర్యాప్తు చేపట్టారు.

టిటిడి ఉద్యోగిని అరెస్టు చేయాలి
కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాలి
ఐద్వా, ప్రజాసంఘాల నిరసన

ఐద్వా ఆద్వర్యంలో నిరసన

భారతీని వరకట్న వేధింపులకు గురి చేసి, ఆమె మృతికి కారణమైన తులసిరామ్‌ను కఠినంగా శిక్షించాంలని కోరుతూ ఐద్వా, ఐఎఫ్‌టియు, సిఐటియు, ఆశాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో టిటిడి ఏడి బిల్డింగ్ ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మీ మాట్లాడుతూ బారతీ మరణానికి కారణమైన తులసిరామ్‌ను కఠినంగా శిక్షించాలని, అతన్ని ఉద్యోగం నుంచి తొలగించి, కుమార్తె నిఖితకు ఉద్యోగం ఇవ్వాలని, ఆ అమ్మాయి పూర్తి బాద్యత టిటిడి తీసుకువాలని డిమాండు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, సిఐటియు నగర కార్యదర్శి వేణుగోపాల్, ఐఎఫ్‌టియు కార్యదర్శి వెంకటరత్నం, ఐఎఫ్‌టియు గంగ, మృతురాలి తల్లి లక్ష్మీ, కుమార్తె నిఖిత, పాల్గొన్నారు.

రూ.600 కోట్లతో..

తిరుపతి సత్రాలు పునర్నిర్మాణం

చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మిక విలువలు / టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు

ప్రజాశక్తి - తిరుమల

'సనాతన ధర్మాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయాలి.. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మిక విలువలు పెంచేలా ఎల్‌కెజి నుంచే భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేయాలి.. 25 ఏళ్లలోపు యువతీ యువకులు గోవింద కోటి రాసిన వారికి విఐపి బ్రేక్ దర్శనం కల్పించాలని, పది లక్షల వెయ్యి నూటపదహార్లు రాసిన భక్తునికి బ్రేక్ దర్శనం కల్పించాలి' అని నిర్ణయించారు. 600 కోట్ల నిధులతో తిరుపతి సత్రాలను పునర్నిర్మించాలని తీర్మానం చేశారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో టిటిడి పాలక మండలి సమావేశం కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈనెల 18న ప్రభుత్వం తరపున సిఎం జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా 2024 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తారన్నారు. సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చెప్పారు.

టిటిడి పాలకమండలి నిర్ణయాలు

రూ.1.65 కోట్లతో ముంబాయిలో మరో ఆలయ నిర్మాణం చేపట్టాలి. రూ.5.30 కోట్లతో సమాచార కేంద్రం నిర్మాణం పాలకమండలి సభ్యులే నిర్మిస్తారు. రూ.2 కోట్లతో మూలస్థాన ఎల్లమ్మ ఆలయం ఆధునీకరణ. రూ.49.5 కోట్లతో టిటిడి క్వార్టర్స్ ఆధునీకరణ. 413 మంది అర్చకులు, పరిచారకులు, పోటు సిబ్బందిపోస్టులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదన. పద్మావతి ఆస్పత్రిలో 300 మంది సిబ్బంది నియామకానికి ఆమోదం. రూ.2.46 కోట్లతో టిటిడి ఆస్పత్రుల్లో మందుల కొనుగోలుకు ఆమోదం. రూ.47 వేద అధ్యాపకుల పోస్టుల మంజూరుకు ఆమోదం. రూ.38 కోట్లతో టిటిడి ఉద్యోగుల ఇళ్లస్థలాల్లో సౌకర్యాల కల్పనకు నిధుల కేటాయింపు. తిరుపతి రోడ్ల మరమ్మతుకు రూ.4 కోట్లు కేటాయింపు. రూ.600 కోట్లతో గోవిందరాజ సత్రాల స్థానంలో అచ్చుతం, శ్రీపాదం భవనాల నిర్మాణం.

అడ్వైజరీ కమిటీ ఛైర్మన్‌గా ఎజె శేఖర్‌రెడ్డి

తమిళనాడు, పాండిచ్చేరి లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా ఏజే శేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తిరుమల లోని టీటీడీ చైర్మన్ క్యాంప్ కార్యాలయం లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి తన చేతుల మీదుగా ఉత్తర్వులను అందజేశారు. శేఖర్ రెడ్డిని భూమన కరుణాకర రెడ్డి అభినందించారు.

'ఉపాధి' లక్ష్యాలను పూర్తి చేయాలి

సామాజిక తనిఖీ సభలో పీడీ శ్రీనివాస్ ప్రసాద్

ప్రజాశక్తి - సత్యవేడు

ఉపాధి పనులలో లక్ష్యాలను పూర్తి చేసి సత్యవేడు మండలాన్ని ఆదర్శంగా నిలపాలని తిరుపతి జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసు ప్రసాద్ కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధి ఏపీవో కష్ణయ్య పర్యవేక్షణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక సభకు ఆయన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అంబుడ్స్‌మెన్ రస రాయనాయుడు, జిల్లా విజిలెన్స్ అధికారిని భాగ్యలక్ష్మి, ఏపీడి ప్రేమ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పీడీ శ్రీనివాసుప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వల్ల నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపడిందన్నారు. పట్టణాలకు దీటుగా నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక లావాదేవీలు పెరిగిందన్నారు. తద్వారా పేద వర్గాల్లో కొనుగోలు శక్తి పెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇది కేవలం ఉపాధి హామీ పథకం అమలు కావడం వల్లే సాధ్యపడిందన్నారు. అందువల్ల జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాల్సిన బాధ్యత ఉపాధి అధికారులపై ఉందన్నారు. పనులు కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీలో ఫీల్డ్ అసిస్టెంట్ ఒక కూలీగా పనిచేస్తూ ఉపాధి లక్ష్యాలను పూర్తి చేయాల్సి ఉందన్నారు.

మండలంలో ప్రస్తుతం 1300 మంది ఉపాధిలో వంద రోజులు పూర్తి చేసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో నాలుగు వేల కుటుంబాలకు ఉపాధిని కల్పించి జిల్లాలోనే సత్యవేడు మండలాన్ని ఆదర్శంగా తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నపాటి లొసుగులు ఉన్నాయే తప్ప, అవినీతి ఎక్కడ జరగలేదన్నారు. అయితే మండలంలో లక్ష్యసాధనలో వెనుకబడిన 13 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు వారి పనితీరును మరో పది రోజుల్లో మెరుగుపరచకపోతే సస్పెండ్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

సామాజిక తనిఖీలో వెల్లడైన అవకతవకలకు సంబంధించి 51,325 రూపాయలు రికవరికి ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసు ప్రసాద్ ఆదేశించారు. ఇందులో రికవరీ 28,325 రూపాయలు కాగా కొలతల తేడాలు, అదనపు పేమెంటు తదితర వాటిపై సంబంధిత బాధ్యులకు 23 వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఆవులయ్య, ఉపాధి అధికారి లోకమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ సుమలత, డేటా ఎంట్రీ ఆపరేటర్ చెంచయ్య పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆర్‌కె రోజా

అవార్డు అందుకుంటున్న అద్దూరి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

విద్యా వ్యవస్థలో వినూత్నమైన విప్లవాత్మక మార్పులు తెచ్చి విద్యకు పెద్దపీట వేసి నాణ్యమైన విద్యను ముఖ్యమంత్రి అందిస్తున్నారని మంత్రి ఆర్‌కో రోజా అన్నారు. సమసమాజ స్థాపనలో ఉపాధ్యాయులకు గురుతర బాధ్యత ఉందని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి చెప్పారు. విద్యార్థి ఉన్నతే తన సంతోషంగా ఉపాధ్యాయులు భావిస్తారని ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం మహతి ఆడిటోరియంలో గురుపూజోత్సవ వేడుకలు జరిగాయి. తొలుత రాష్ట్రపతి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తిరుపతి జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 76 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలను అందించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ విద్యావ్యవస్థలో వినూత్నమైన మార్పులు తెచ్చి విద్యకు ముఖ్యమంత్రి పెద్దపీట వేశారని, దాదాపు 70వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రతి పిల్లవాడిపై పెట్టే ప్రతి పైసా వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని అన్నారు. మంచి విలువలు కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులను మంచి మార్గంలో పెట్టేందుకు నాంది పలుకుతారని అన్నారు. నాడు-నేడు పనులతో ప్రైవేట్ విద్యా వ్యవస్థకు దీటుగా బోధన వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సద్గురువులను గౌరవించుకుంటే సమాజాన్ని గౌరవించినట్లే అని అన్నారు. నేటి కాలంలో ఉపాధ్యాయులకు విలువ తగ్గిందనే మాటలో వాస్తవం లేదని, వారిపై ఎంతో గురుతర బాధ్యత ఉందన్నారు. ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ డాక్టర్లకు ఎలా అయితే ప్రొటెక్షన్ యాక్ట్ ఉందో అలాంటి యాక్ట్ గురువులకు ఉండాలన్నారు. ముఖ్యమంత్రి అనేక విద్యా సంస్కరణలు అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షత వహించారు. ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎస్ఎస్ఎ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేవారే గురువు

తిరుపతి సిటి : ఉత్తమ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దేవారే గురుని స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్‌వి కుమార్ అన్నారు. స్విమ్స్ పద్మావతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆర్‌వికుమార్ మాట్లాడుతూ గురుశిష్య పరంపర భావితరాలలో కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, వైస్‌ప్రిన్సిపల్ ముక్తేశ్వరయ్య, డాక్టర్ నాగరాజు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ వనజాక్షమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ పాల్గొన్నారు. సర్వేపల్లి రాధాక్రిష్ణన్ నడయాడిన తిరుపతిలో మనం ఉన్నందుకు గర్వపడాలన్నారు. వైద్యవిద్య బోధనలను, సేవలను అందించిన సీనియర్ వైద్యులు డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ వి.శివకుమార్, బిసిఎం ప్రసాద్, అరుణ, అల్లాడి మోహన్‌లను ఘనంగా సన్మానించారు.

పాకాలలో... ఎన్‌విఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఎంపిడిఒ ప్రభాకర్, ఎంఇఒ బాబ్జి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. జడ్‌పిటిసి నంగా పద్మజారెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లోనూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు. 21 మంది ఉపాధ్యాయులను బెస్ట్ టీచర్ అవార్డు ఇచ్చి సన్మానం చేశారు.

పుత్తూరు టౌన్‌లో.. శేషసాయి పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం, శ్రీకృష్ణ జన్మాష్టమి నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు కె.రమేష్, ఎస్‌వి సుబ్బయ్య, డి.జయప్రకాశ్, కెఎస్ మనోజ్, ఎన్.శారద నరసింహులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెంచయ్య పాల్గొని శ్రీకృష్ణ పరమాత్ముని ప్రతిమకు, డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణ ఫొటోలకు పూలమాల వేసి పూజలు చేశారు. దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో కీలకమైనదని ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి అన్నారు.

ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా లావణ్య

దొరవారిసత్రం : మండల పరిధిలోని మావిళ్లపాడు గ్రామంలో ఎపి మోడల్ పాఠశాల తెలుగు టీచర్‌గా పనిచేస్తున్న పోతురాజు లావణ్య తిరుపతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. అతి తక్కువ సెలవులు పెట్టడం, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో ఆమెకు ఈ అవార్డు దక్కింది. తిరుపతిలో మంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మండల విద్యాశాఖాధికారి మునిశేఖర్, ప్రిన్సిపల్ సుమలత అభినందనలు తెలిపారు.

బిఎన్‌కండ్రిగలో.. వికాస్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఛైర్మన్ పల్లమాల సుధాకర్, డైరెక్టర్ వసుధ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల ఛైర్మన్ సోదరుడు ప్రశాంత్, స్టేట్ బ్యాంక్ మేనేజర్ పల్లమాల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం. గణేష్, ఏడి. రాము, ప్రిన్సిపాల్.మనోహర్, హెచ్ఎం సురేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పిచ్చాటూరులో.. హైస్కూల హిందీ టాచర్ మల్లీశ్వరి ఉత్తమ అవార్డును మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. ధ్యానం, యోగా వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఎంఇఒ హేమమాలిని, ప్రధానోపాధ్యాయులు యుగంధర్‌రాజు అభినందనలు తెలిపారు.

కోటలో... బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అద్దూరి వెంకటేశ్వర్లు మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. శ్రీ ప్రగతి విద్యాసంస్థల్లో క్రిష్ణాష్టమి, ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి దారా మస్తానయ్య ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

వరదయ్యపాళెంలో.. ఫ్యాప్టో ఆధ్వర్యంలో లోక ఫౌండేషన్ సౌజన్యంతో వన్‌నెస్ కోచింగ్ సెంటర్‌లో నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి జి.సరస్వతి పాల్గొన్నారు. లోక ఫౌండేషన్ ప్రతినిధి రుద్ర దాసాజీ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో విద్యార్థులకు నైతిక విద్యను బోధించాలన్నారు. సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండో మండల విద్యాశాఖాధికారి గున్నయ్య, హరగోపాల్, శ్యామసుందర్, శశికుమార్ పాల్గొన్నారు.

తిరుపతి (మంగళం)లో.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది పిటిటిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.కేశవులునాయుడు పాల్గొన్నారు. **తడలో..** ఉత్తమ ఉపాధ్యాయులు చెంచురామయ్య, ఎల్‌వి శారద, ఎన్.రాజేశ్వరిలను మండల విద్యాశాఖాధికారి మల్లికార్జునరావు, ఎంపిపి రఘురెడ్డి, తడ సర్పంచి ఆర్ముగం తడ కండ్రిగ సర్పంచి జయప్రద శశికుమార్ సత్కరించారు.


మహిళా వర్సిటీలో..

చిన్నగొట్టిగల్లులో.. భాకరాపేటలోని గీతాంజలి, సాయిరాం, నారాయణ స్కూళ్లలో క్రిష్ణాష్టమి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్లు గిరికుమార్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మోహన్ పాల్గొన్నారు. గూడూరులో... సరస్వతి శిశుమందిరం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులు ఆర్‌వి రావు, కోశాధికారి రామ్మోహన్, సభ్యులు వెంకట రమణయ్య, నాగ రవళి పాల్గొన్నారు. **క్యాంపస్‌లో..** విశ్వం హైస్కూలు వేదికగా అన్నమయ్య, నెల్లూరు జిల్లాల నుంచి వచ్చిన 165 మంది డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్లు ఆరు రోజుల పాటు రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణ వేదికగా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. కరస్పాండెంట్ విశ్వనాథరెడ్డి, ప్రఖ్యాత తెగులు రచయిత నామిని సుబ్రమణ్యం నాయుడు, సాకం నాగరాజు పాల్గొన్నారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం అధ్యక్షులు పి.భువనేశ్వరి నేతృత్వంలో జరిగింది. శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వై.గంగాధర్‌రావు ఆధ్వర్యంలో జరిగింది. డిప్యూటీ వార్డెన్ డాక్టర్ సిఎల్ చెన్నారెడ్డి, ఆంగ్ల అధ్యాపకులు సి.శ్రీనివాసులునాయుడు, తెలుగు అధ్యాపకురాలు కె.వెంకటరమణమ్మ పాల్గొన్నారు. మహిళా వర్సిటీలో ప్రొఫెసర్ రమ్యకుబేర, ప్రొఫెసర్ జాన్ సుష్మ, డాక్టర్ నీరజ, అసోసియేషన్ అవార్డు గ్రహీతను సన్మానించారు. పూర్వపు వీసీలను, రెక్టార్లను, రిజిస్ట్రార్లను, ప్రొఫెసర్లను సన్మానించారు.

ఈ ప్రపంచంలో గురువుకున్న స్థానం ఎవ్వరికి లేదని, అజ్ఞానమనే చీకటిని పారదోలి కాంతి అనే జ్ఞానాన్ని అందించేవాడే గురువు అని ఆచార్య కె. రాజారెడ్డి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని విశ్రాంత అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో 75 సంవత్సరాలు పూర్తయిన అధ్యాపకులకు ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకుని గురుపూజ కార్యక్రమాన్ని మంగళవారం సెనెట్ హాల్‌లో నిర్వహించారు.

వెంకటగిరిలో... మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఆదిలక్ష్మి, టి.వేణమ్మ, నాగభూషణమ్మ, పి.బుజ్జమ్మ, రమేష్, ఎండి రఫీలను ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు తమ్మిరెడ్డి తనుజ, సర్పంచుల సంఘం అధ్యక్షులు మస్తాన్, మండల విద్యాశాఖాధికారి 1 వెంకటేశ్వర్లు. విదాకచశాఖాధిరాని 2 బాలయ్య, యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో...నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్రని జడ్పిటిసి ఢిల్లీ రాణి అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన యశోవతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయ వేలు, ఉపాధ్యాయులు జీకే బాబు రెడ్డి. నాగేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో కమ్మకండ్రిగ గ్రామం చేకూరి నాగమనాయుడు ఎర్రమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం జరిగింది.

శ్రీకాళహస్తి : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని గాంధీ వీధిలో ఉన్న నిత్యా ఫిట్నెస్ సెంటర్ అధినేత మాస్టర్ జ్యోతిరావును మంగళవారం ఆయన శిష్యులు ఘనంగా సన్మానించారు.

వాయిస్ ఆఫ్ బిలీఫ్‌గా షారుక్ ఖాన్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

థమ్స్ ఆప్, కోకోకోలా కంపెనీ ప్రపంచ క్రికెట్ కప్ సందర్భంగా రూపొందించిన థమ్స్ అప్ ఉథా, ఇండియా ఇండియా మచా' అనే ప్రచారానికి వాయిస్ ఆఫ్ బిలీఫ్‌గా బాలీవుడ్ కింగ్, ప్రముఖ హీరో షారుక్ ఖాన్‌ను ఎంపిక చేసినట్లు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఆర్నాబ్‌రాయ్ తెలిపారు . ఓ ప్రయివేట్ హోటల్ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ క్రికెట్‌కప్ అనుబంధం అధ్యాయాన్ని ఆవిష్కరించేందుకు ఈయనతో పాటు క్రికెట్ దిగ్గజాలు ఇండియా కెప్టెన్ రోహిత్ శర్య, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు అభిమానులను ప్రేరేపిస్తారన్నారు. మేకింగ్ ఇండియా బిలీవ్ ఇన్ టీమ్ ఇండియా ప్రచారం ప్రత్యేక కథనంతో ఉంటుందన్నారు. క్రికెట్ ప్రపంచ కప్‌తో థమ్స్ ఆప్ బాగస్వామ్యం అభిమానులను బలోపేతం చేయడం, వారి అభిప్రాయాలను తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సుఖేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ ఉనికిని విస్తరించేందుకు చర్యలు

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

ఎంఎస్ఎంఈ ప్రమోషన్ కౌన్సిల్ తమిళనాడులో తన ఉనికిని విస్తరించేందుకు చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి నారాయణన్ టీ రాణె కౌన్సిల్‌పై విశ్వాసం వ్యక్తం చేశారు. వెనుకబడిన పారిశ్రామికవేత్తలకు పథకాల ప్రయోజనాలను అందించడం, కొత్త పారిశ్రామికవేత్తల కోసం ప్రభుత్వ సంస్థలతో కలిసి పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ఎంఎస్ఎంఈ బిజినెస్ స్కేల్ అప్ సమ్మిట్‌ను చెన్నై క్రౌన్ ప్లాజా హెూటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించడానికి కౌన్సిల్ ప్రయత్నాలను ప్రశంసించారు. ప్రధానమంత్రి దూరదష్టితో కూడిన నాయకత్వంలో 'ఆత్మ నిర్భర్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి తన శాఖ అద్భుతమైన కషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ ప్రమోషన్ కౌన్సిల్ నేషనల్ ఛైర్మన్ డాక్టర్ ఈ ముత్తురామన్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ రంగం విస్తరణకు విపరీతమైన అవకాశం ఉందన్నారు. వద్ధికి అపరిమిత సంభావ్యతను కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చౌదరి, విమల్‌చంద్ ఎస్ – నేషనల్ డైరెక్టర్, డి. హేమమాలిని – నేషనల్ డైరెక్టర్, ఎం.వి. చౌదరి – ఛైర్మన్, అరుణ్ సురేష్ – వైస్ ఛైర్మన్ పాల్గొన్నారు.

ఆరేటమ్మ బ్రహ్మోత్సవాల్లో ఆర్‌కె రోజా

పుత్తూరు టౌన్ : ఆరేటమ్మ బ్రహ్మోత్సవాల్లో మంత్రి ఆర్‌కె రోజా మంగళవారం పాల్గొన్నారు. మంత్రి చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరేటమ్మ ఆలయ ఛైర్మన్ మనోహర్‌రెడ్డి, సదాశివ ఆలయ ఛైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ ఎ.హరి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కోట : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుందని కోట ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఐ. కష్ణమ్మ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి స్కూలు వద్ద సూపర్వైజర్ కష్ణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ ఐ.కష్ణమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో పౌష్టిక ఆహారాన్ని తయారు చేసుకునే విధానాలపై ఆమె మహిళలకు వివరించారు. ఈకార్యక్రమంలో మహిళా పోలీస్ టి. కామాక్షి, అంగన్వాడీ కార్యకర్తలు వి.శశి, పి. సుజాత, ఆర్ మాధవి, పి. ముత్యాలమ్మ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక ఏర్పాటు : తడుకు సర్పంచ్

పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని తడుకు పంచాయతీ పరిధిలోని ఎగువ గూళూరు. గ్రామంలో పారిశుద్ధ్యం పై. సర్పంచి బొబ్బిలి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్యం కార్మికుల చేత డ్రైనేజీ కాలువలలో చెత్త చెదారం చెట్లు లేకుండా తొలగించారు. ప్రజలకు ఎలాంటి పారిశుద్యానికి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు ఏర్పాటు చేస్తున్నామని సర్పంచి బొబ్బిలి వెంకటేష్ తెలిపారు. డ్రైనేజీ కాలువలో శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లి దుర్వాసన లేకుండా ఏర్పాటు చేశారు

బస్సు బోల్తా :ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం

బస్సు బోల్తా పడి ముగ్గురుకి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది విరాళాల్లోకి వెళ్తే... అపాచీ పరిశ్రమకు సంబంధించిన బస్సు కార్మికులతో వరదయ్యపాలెం నుండి వెళ్తున్న క్రమంలో బత్తులవల్లం చెక్‌పోస్టు వద్ద అతివేగంతో మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురి కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉందని కార్మికులు తెలిపారు. హుటాహుటిన సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఎవరికీ ప్రాణాపాయం లేకపోయేసరికి అందురూ ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అతివేగం వల్లే ప్రమాదం జరిగిందని కార్మికులు తెలిపారు.

సీటు బెల్టుతో సురక్షిత ప్రయాణం

రేణిగుంట : సీటు బెల్ట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని సీతాఫల్ టెక్నాలజీస్ సీఈఓ దుగసాని సతీష్ కుమార్ వాహనదారులను కోరారు. మంగళవారం కేఎల్ఎం సర్కిల్ వద్ద ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ సీతాఫల్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో గాజులమండ్యం పోలీసులతో సంయుక్తంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను ఉచితంగా అందజేస్తూ కారు వాహనదారులకు రోజా పువ్వులు అందించి సీటు బెల్టు ధరించాలని కోరుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గాజులమండ్యం సిఐ సుబ్బరాయుడు, ఎస్సై ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఆ దారిలో 'నడుములు' పోతాయ్..!

ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నిత్యం ప్రమాదాలు / వినతులను పట్టించుకోని ఆర్ అండ్ బి

ప్రజాశక్తి - నాయుడుపేట

'ఆ దారిలో 'నడుములు' పోతాయ్.. ఏంటీ మనుష్యులు పోరా అని మీ డౌటా.. డౌటక్కరలేదు మనుష్యులు పోతారు... నడుములు పోతాయి.. నడుములే కాదండోయ్.. డెలివరీ కష్టమయ్యేవారు ఆ దారిలో వెళితే చాలు ప్రసవం సులభతరంగా అయిపోతుంది.. అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికుల పాలిట శాపమయ్యింది.. నాయుడుపేట - చెన్నయ్ - కలకత్తా హైవేకి ప్రధాన మార్గమైన విన్నమాల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా ఆర్ అండ్ బి అధికారులకు చీమకుట్టినట్లయినా అనిపించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ హైవే తారు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణా లోపానికి తోడు రోడ్డును నాశిరకంగా నిర్మించడంతో బ్రిడ్జి మొదటి నుంచి దిగేంత వరకూ రోడ్డు పొడవునా నాలుగు కట్టలు ఏర్పడి ఉన్నాయి. దీంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అనేకమంది క్షతగాత్రులవుతున్నారు. గతంలో ప్రమాదాలు జరిగి ఎంతోమంది మృతిచెందిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ విషయమై ఆర్ అండ్ బి అధికారులను పలుమార్లు ప్రశ్నించినా స్పందించని పరిస్థితి. ఈ దారిలో రోజూ వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. రోజు మార్చి రోజైనా ఈ రహదారిలో ప్రమాదాలకు గురవుతూనే ఉంటారు. ఇకనైనా సూళ్లూరుపేట ఎంఎల్ఎ కిలివేటి సంజీవయ్య జోక్యం చేసుకుని జరుగుతున్న ప్రమాదాలను ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎత్తుపల్లాల జాతీయ రహదారి

దొంగపట్టాలు సృష్టించిన విశ్వనాథరెడ్డిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

దొంగ పట్టాలు సృష్టించి లక్షలాది రూపాయలు వసూలు చేసిన వైసిపి కన్వీనర్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత డిమాండ్‌చేశారు. మంగళవారం కుక్కంబాకం దళితులకు న్యాయం చేయాలని ఎంఆర్ఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ రెండు మూడు దశాబ్దాలుగా దళితులు సాగు చేస్తున్న భూమికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. దొంగ పట్టాలు సృష్టించి వారి నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మనోవేదనకు గురిచేశారని, ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితి కల్పించిన వైసిపి మండల కన్వీనర్ ఆర్ఎస్ విద్యానందరెడ్డిని అరెస్టు చేసి, ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్‌చేశారు. గ్రామంలోని వారికి కాకుండా బయట వ్యక్తులకు ఈ భూములు చెందేలా చర్యలు తీసుకున్న గత మండల రెవెన్యూ అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు పేదల పక్షాన నిలబడి అర్హులైన దళితులకు పట్టాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రమణయ్య, మండల నాయకులు తిరుపాలయ్య, ముని సుబ్బయ్య, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో..

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న వైసిపి మండల కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డిని సస్పెండ్ చేయాలని వైసిపి విద్యార్థిసంఘం అధ్యక్షులు మునిరాజ, సోషల్ మీడియా మండల కన్వీనర్ హేమంత్, మండల యూత్ నాయకులు కిరణ్‌యాదవ్ డిమాండ్‌చేశారు. విద్యానాథరెడ్డి ఆగడాలకు నిరసనగా బస్టాండ్ వద్ద యూత్ నాయకులు ధర్నా చేశారు. కుక్కంబాకం గ్రామానికి చెందిన దళిత

రైతులు సాగు చేస్తున్న భూములకు పాస్‌బుక్‌లు ఇప్పిస్తామని లోలాది రూపాయలు తీసుకుని నకిలీ పాసుపుస్తకాలు ఇవ్వడం వల్ల ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆయనపై చర్యలు తీసుకోని పక్షంలో యూత్ పదవులకు రాజీనామా చేస్తామని హెచ్చరించారు. వీరికి కుక్కంబాకం గ్రామ దళితులు మద్దతు ఇచ్చారు.

టిడిపి ఆధ్వర్యంలో..

నకిలీ పాసు పుస్తకాలు, భూముల బదిలీలపై విచారణ చేపట్టాలని టిడిపి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షులు సుధాకర్‌నాయుడు మాట్లాడుతూ వైసిపి కన్వీనర్ విద్యానాథరెడ్డి, గత తహశీల్దార్ గణేష్ కలిసి డికెటి పట్టాలను ఒకరి పేరు నుంచి మరొకరి పేరుతో పాసు పుస్తకాలు మార్చేందుకు ఎకరాకు రెండు లక్షల రూపాయలు, సెటిల్మెంట్ పొలాలకు ఎకరాకు లక్ష చొప్పున వసూలు చేశారన్నారు. జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ కన్నయ్యనాయుడు మాట్లాడుతూ ఎంఎల్ఎ సహకారంతో 700 ఎకరాల భూములను అన్యాక్రాంతం చేసి వారి అనుచరుల పేరుతో పాసు పుస్తకాలు చేయించుకున్నారని ఆరోపించారు. డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారిని నియమించి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్‌చేశారు. సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, మేదర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ సుందరయ్య పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో..

నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్న వైసిపి మండల అధ్యక్షునిపై క్రిమినల్ కేసు పెట్టి అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్దన్ డిమాండ్‌చేశారు. రైతుల వద్ద లక్షల రూపాయలు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మేయర్ డాక్టర్ శిరీషకు టిటిడి ఛైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకరరెడ్డి ప్రత్యేకంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు, మేయర్ దంపతులను ఆశీర్వదించారు. మేయర్ డాక్టర్ శిరీష జన్మదిన సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేశారు. మేయర్ డాక్టర్ శిరీష జన్మదిన వేడుకలు మంగళవారం తన చాంబర్లో ఘనంగా నిర్వహించారు. నగరపాలక కమిషనర్ హరిత, వివిధ శాఖల ఉద్యోగులు మేయర్ ని కలసి పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కేక్ కట్ చేశారు. దాడ్డా రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేసి అన్నదానం నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. వైష్ణవి హాస్పిటల్ వద్ద డాక్టర్స్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరము అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఆలయాల అర్చకులు మేయర్ డాక్టర్ శిరీష ను కలిసి ఆశీర్వదించారు.



అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

తిరుపతి టౌన్ : నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం కమిషనర్ సమీక్షించారు. ఎవరి పరిధిలో ఏ ఏ పనులు జరుగుతున్నాయి, ఎంత మేర అయ్యాయి అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మాస్టర్ ప్లాన్ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, సి.సి.రోడ్లు వేగంగా చేయాలన్నారు. వర్షాలు పడుతున్న తరుణంలో మురుగునీటి కాలువల్లో ఎక్కడా చెత్త పేరుకు పోకుండా, డ్రైనేజీ నీరు రోడ్లపైకి రాకుండా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి. ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, మహేష్, నరేంద్ర తదితరులు ఉన్నారు.

చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి –రామచంద్రపురం

నెమ్మల గుంటపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గ్రామస్తులు అడ్డుకున్నారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించేందుకు ప్రవేశించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని 'మా గ్రామానికి అభివృద్ధి.సంక్షేమ ఫలాలు ఇవ్వడం లేదు..... అలాంటప్పుడు మా గ్రామంలో గడపగడపకు కార్యక్రమం అవసరం లేదు' అంటూ గ్రామంలోని యువకులు అడ్డుకున్నారు.

వర్షంలోనూ కలెక్టర్ పరిశీలన

వెంకటగిరిలో కలెక్టర్ ర్యాండమ్ తనిఖీలు

వెంకటగిరి : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో జరిగిన తొలగింపులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ర్యాండమ్ తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక అధికారి చెన్నయ్య పాల్గొన్నారు. వెంకటగిరి మున్సిపాలిటీ, బాలాయపల్లి మండలాల్లో పలు పోలింగ్ బూత్‌లను, గృహాలను ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. వెంకటగిరి నియోజక వర్గంలో తొలగించబడిన మొత్తం 17,754 ఓటర్ల జాబితా లో చనిపోయిన వారు 12556, రిపీటెడ్ 3480, మరొక ప్రాంతానికి తరలి వెళ్లిన వారు 1716 గా ఉందని దీని మేరకు ర్యాండంగా పరిశీలించడం జరిగిందనీ తెలిపారు.

ఓటర్ల జాబితాను పారదర్శకంగా పరిశీలన

ఓటర్ల జాబితా కోసం ఇంటింటికి తిరిగి పారదర్శకంగా సర్వే నిర్వహించడం జరిగిందని తిరుపతి ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నియోజకవర్గ ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ ఛాంబర్ నందు మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామని, తిరుపతి నియోజకవర్గ పరిధిలో 265 పోలింగ్ కేంద్రాలకు 265 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లను నియమించడంతో బాటు రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను కూడా కలుపుని సర్వేని పకడ్బందిగా చేపట్టామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫల సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :

స్థానిక త్యాగరాజా వీధిలోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ ,ఆంధ్రమహిళా మండలివారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్నర్ వీల్ క్లబ్ , ఆంధ్ర మహిళ మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాత గా సౌందర్య మ్మ వ్యవహరించి ఐదు వేల రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వందన , మహిళ మండలి అధ్యక్షురాలు జమునమ్మ కార్యదర్శి స్నేహ లత రెడ్డి , మైధిలి, లక్ష్మీ రెడ్ సంస్థ అధ్యక్షుడు సుధీర్ , శ్రీనివాస చారి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

జీవో 70, 71 ఉపసంహరించుకోవాలి : ఎస్‌డబ్ల్యుఎఫ్

నాయుడుపేట : జీవో నంబర్ 70, 71లను ఉపసంహరించుకుని, 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని ఎపిఎస్ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మల్లికార్జున డిమాండ్‌చేశారు. సిఐటియు కార్యాలయంలో రీజినల్ ఆఫీసు బేరర్స్ సమావేశం మంగళవారం జరిగింది. సిఐటియు నాయకులు శివకవి ముకుంద హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ జీవో 70, 71 వల్ల ఉద్యోగ భద్రతకు భంగం కలుగుతుందన్నారు. తనిఖీ విధానంలో మార్పులు రావాలని, ఉద్యోగులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనమైన తరువాత ఉద్యోగ భద్రత ఉంటుందని, పెన్షన్ వస్తుందని ఆశించారన్నారు. ఇపుడు ఆర్టీసీలో యధాతథంగా శిక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు. అప్పీలు మూడు దశల్లో ఇవ్వాల్సి ఉండగా రెండు దశలకు కుదించి ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

ఏర్పేడులో నిరసన

భోజనెత్త ఎస్టీకాలనీ నీటి సమస్యపై స్పందన

పుత్తూరు టౌన్ : పట్టణంలోని 27వ వార్డు భోజనెత్త ఎస్టీ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో సిపిఎం నాయకులు వెంకటేష్, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎంఎన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. మంగళవారం గ్రామంలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేష్, నందయ్య మాట్లాడుతూ వార్డులో ఒక్కో కుటుంబానికి తాగునీరు ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నందుకు 150 రూపాయలు పన్ను వసూలు చేస్తున్నారని తెలిపారు. పన్ను వసూలు చేస్తూ తాగునీరు సరఫరా చేయకపోవడం శోచనీయమన్నారు.

ధరలు తగ్గించాలని వినతి

కెవిబిపురం : నిత్యావసర ధరలు తగ్గించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తహశీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం సమర్పించారు. మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారని నాయకులు మండిపడ్డారు.

ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సమరభేరి

ఏర్పేడు : సిపిఎం ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాలు మంగళవారం సమరభేరిలో భాగంగా ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏర్పేడు హరిజనవాడ స్మశానానికి దారి లేదని దానిని ఎమ్మార్వో వెంటనే కల్పించుకుని దారి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తందాడు గ్రామస్తులు పాల్గొన్నారు. మరియు కెవిపిఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు రంగయ్య, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT SATHYAVEDU
O.S. No. 38 / 2023

BETWEEN:-
K.V. Dorairajan ..... Plaintiff
And:-
N. Nagarathnamma .....Defendant

SUIT SUMMONS TO DEFENDANT

Smt. N. Nagarathnamma,
S/o Venkatesh,
Door No.3-77, Bazaar street,
Nagalapuram town and Mandal,
Tirupati District, A.P.,

Please take notice that the above suit i.e., O.S.No. 38/2023 is posted to 05-10-2023 for your appearance. You are therefore directed by the above said Hon'ble Court to attend on 05-10-2023 at 10.30 A.M and represent the matter either in person (or) through your advocate. Failing which the matter will be decided exparte.

By order of the court
D. MUNISEKHAR, B.A., B.L.,
ADVOCATE, SATHYAVEDU,
CELL : 9441304205.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE : TIRUPATI
A.S. NO. 31 OF 2020

BETWEEN:-
P. Mohan Reddy & Others
..... Petitioners/Appellants
And:-
M/s Marg Limited & Others .....Respondents

NOTICE TO RESPONDENT NO.S 2 & 5

2. M/s Blue Cherry Constructions Private Limited, represented by its Managing Director, Holding its office at 2nd floor, D.No. 3-38, Thummalagunta Village, SV University post, Chandragiri Mandal.
5. Marg Business Park Pvt., Ltd., respresented by its Managing Director, holding its at Regd. Office Marg Axis. at D.No. 4-318, Old Mahabalipuram Road, Kottiwakkam, Chennai - 600 041.

The above Appeal stands posted for appearance of R.2 & R.5(R.2 M/s Blue Cherry Constructions Pvt., Ltd., R.5 Marg Business Part., Ltd.,) on 15-09-2023 at 10.30 AM either in person or through counsel; else the matter will be decided exparte.

K. S. SRIDHAR, B.Sc., B.L.,
ADVOCATES FOR APPELLANTS

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE : TIRUPATI
I.A. No. 90 OF 2020
A.S. No. 31 OF 2020

BETWEEN:-
P. Mohan Reddy & Others
..... Petitioners/Appellants
And:-
M/s Marg Limited & Others
.....Respondents

NOTICE TO RESPONDENT NO.1

1. M/s Marg Limited, represented by its Managing Director, holding its office at D.No. 4-318, Old Mahabalipuram Road, Kottiwakkam, Chennai - 600 041.

The above I.A stands posted for appearance of R.1 (M/s Marg Limited) on 15-09-2023 at 10.30 AM either in person or through counsel; else the matter will be decided exparte.

K. S. SRIDHAR, B.Sc., B.L.,
ADVOCATES FOR PETITIONRS

IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE : TRUPATI
E.P.No. 50/2020, A.R.C.No.34/2018
M/s. Shriram City Union Finance Limited, Tirupati-2, Rep. by its GPA holder
...Decree Holder
Vs
LSrinivasulu and 2 others
...Judgment Debtors

RULE 54 NOTICE TO J.Dr No.1

1) L. Srinivasulu, S/o. L. Lakshmaiah, R/o D.No. 18-1-9/5C, Yashodanagar. Tirupati(Urban), Chittoor Dist.-517501.

Whereas the decree holder has filed the above E.P. against you For realization of Award amount by way of attachment of E.P. schedule property. The above E.P. is posted to 22.09.2023 for your appearance, hence you may appear before the aforesaid Court on the above said date at 10-30 A.M., either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided ex-parte.

G.V.SUBBAIAH
Advocate for D.Hr, Tirupati.
Cell No.9440202564